క్లుప్తంగా

ప్రారంభమైన రామమందిరం ప్రతిష్ఠ ఉత్సవాలు



కల్పవృక్ష చిత్రపటాన్ని తిరువీధి చేస్తున్న భక్తులు

సీతానగరం: మండలంలోని పెదంకలాంలో గ్రామస్తులు నిర్మించుకున్న రామమందిరం ప్రతిష్ఠ మహోత్సవాలను ఆగమ పండితులు వేదుల నానిశర్మ పర్యవేక్షణలో వేదపండితులు అరవెల్లి విజయకుమార్ శర్మ అర్చక బృందం శుక్రవారం ప్రారంభించింది. ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నాటుబండి రథం కల్పవృక్షా చిత్రపటాన్ని అధిష్టించి వందలాది మంది మహిళలు పసుపు కలిపిన నీరున్న బిందెలతో రాములు వారి చిత్రపటంతో తిరువీధి నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు నానిశర్మ మాట్లాడుతూ ప్రతిష్ఠ మహోత్సవాలు మూడు రోజులు నిర్వహించనున్నట్టు తెలిపారు. భక్తులంతా స్వామివారి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని, ఆదివారం నిర్వహించనున్న అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులంతా ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఉపాధి పనుల పరిశీలన

మక్కువ: మండలంలోని చప్పబుచ్చమ్మపేట పంచాయతీ మూకవలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ దేవకుమార్ శుక్రవారం పరిశీలించారు. వేతన దారులు హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువైనందున మంచినీరు వెంట తీసుకురావాలన్నారు. పని ప్రదేశం వద్ద టెంట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేతనాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రతిభ



కొల్లి నందిని

సాలూరు: జాతీయ స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన 7వ తరగతి విద్యార్థిని కొల్లి నందిని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. గత నెల జనవరి 27న నేషనల్ హ్యాండ్ రైటింగ్ డే సందర్భంగా నిర్వహించిన నేషనల్ బిగ్గెస్ట్ హ్యాండ్ రైటింగ్ పోటీల్లో నందిని ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పట్టణంలో రవీంద్రభారతి పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నందినిని ఉపాధ్యాయులు అభినందించారు.

అదానీ ఆస్తులను జాతీయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

పాలకొండ రూరల్: దేశ సంపదను దోచుకుంటున్న పారిశ్రామికవేత్త అదానీ ఆస్తులను జాతీయం చేయాలని సీపీఐ నాయకుడు బుడితి అప్పలనాయుడు డిమాండ్‌చేశారు. ఇదే విషయమై ఆయన శుక్రవారం పాలకొండ ఇన్‌చార్జ్ హెడ్‌పోస్ట్ మాస్టర్ ఎం.శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టిన ఆయన కేంద్రం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. గతంలో కేటాయించిన నిధుల కన్నా తక్కువగానే ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం దారుణమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం నిధులు కూడా తగ్గించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను అదాని వంటి మోసపూరిత వ్యక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలకొండ, సీతంపేట, భామిని మండల సీపీఐ కార్యదర్శులు ద్వారపూడి అప్పలనాయుడు, కోరంగి జగదీష్, గుజ్జి జనార్థన తదితరులు పాల్గొన్నారు.

మెనూ తప్పనిసరిగా పాటించాలి

జియ్యమ్మవలస: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం కింద ఇచ్చే మధ్యాహ్న భోజనం వంటకాల్లో తప్పనిసరిగా మెనూ పాటించాలని ఎంపీడీఓ రమేష్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆయన విద్యార్థుల కోసం వండిపెట్టిన భోజనాలను పరిశీలించారు. అంతకుముందు పాఠశాల రికార్డులు గమనించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ప్రతీ విద్యార్థి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యా ప్రగతి మెరుగుపరచాలన్నారు. పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు కూడా నేర్పాలన్నారు.

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం కావాలి

- సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమీక్షలో ఎమ్మెల్యే జోగారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసే దిశగా సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు కృషి చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలంలో 95 శాతం పైబడి హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి కనీసం ఏదో ఒక పథకం ద్వారా అయినా లబ్ధి చేకూర్చడం జరిగిందని, కొన్ని కుటుంబాలకైతే లక్షల రూపాయల్లో ఆర్థిక సహాయం చేసి వారి జీవన స్థితిగతులను మార్చగలిగిన ప్రభుత్వం మనదన్నారు. మన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులంతా కలిసి పురపాలక సంఘంలో పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో పూర్తి స్థాయిలో విజయం సాధించేందుకుగాను క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మీరందరిని నియామకం చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ జి.మాధవరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, 30 వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వార్డు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డీఐఓ డాక్టర్ జగన్‌మోహన్‌రావు

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రావు

పార్వతీపురం టౌన్: గర్భిణులు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికలకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించి రక్తహీనతను అధిగమించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన 23, 24వార్డు సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్యం, పోషకాహార కమిటీ సమావేశానికి హాజరై ఆరోగ్యం, పోషకాహారం, పారిశుద్ధ్యం అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసూతి సంరక్షణ, పోషణ, ఐరన్, కాల్షియం మాత్రలు షెడ్యూల్ ప్రకారం వేయడం, ఆస్పత్రిలో ప్రసవాలు, తదుపరి బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ, హెచ్‌బీఎన్‌సీ కిట్లను, బీఎన్‌సీ కిట్లను ఉపయోగించి నవజాత శిశువులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయడం వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం టీకా నిర్వహణ చేసి నివేదికలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. టీకా పడని పిల్లలను గుర్తించాలని, 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు బాలికల్లో ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. డీపీఓ లీలారాణి, వార్డు సెక్రటరీ కిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ పుష్ప, ఏఎన్‌ఎం విజయ, అంగన్‌వాడీ సిబ్బంది కృష్ణకుమారి, గౌరీమణి, ఎన్‌జీఓ ఈశ్వరరావు, ఆశా కార్యకర్తలు శివాని, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో సంక్షేమ పథకాల జాబితాలు

సీతానగరం: ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను సచివాలయాల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా గోడలకు వేలాడదీయాలని ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి కోరారు. లచ్చయ్యపేట, అంటిపేట సచివాలయాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ శాల ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి, వ్యక్తి పరంగా విద్యార్థి పరంగా ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల జాబితాలను, పథకం లక్ష్యాలను ప్రజలకు సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉద్యోగుల హాజరు రికార్డులు, సచివాలయాల ద్వారా మంజూరు చేసిన ధ్రువపత్రాల పంపిణీ, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ

సీతంపేట: చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ కోసూరు గీతాంజలి అన్నారు. మండలంలోని కిరప గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను వివిధ ప్రశ్నలు అడిగి వారి విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలన్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే గిట్టుబాటు అయ్యే వేతనం లభిస్తుందని తెలిపారు.


ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి

పాలకొండ రూరల్: విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలని పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికలు) ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ సూచించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన ఫేర్‌వెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన బాగా చదువుకుని, భవిష్యత్‌లో ఉన్నత స్థానం చేరుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, కళాశాలకు, ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకొండ రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ బి.శివప్రసాద్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రధాన మార్కెట్, పోస్టాఫీసు రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాలతో బయటకు వచ్చేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకోవాలని అలాగే సంబంధిత ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. ఆటోలు, క్యాబ్‌లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. రోడ్డుకు ఇరువైపులా నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలిపి, ట్రాఫిక్ జామ్‌కు కారకులు అవ్వవద్దన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదన్నారు.

దుకాణాల్లో తనిఖీలు



దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐలు రేవతి, హరికృష్ణ

వీరఘట్టం: మండలంలోని పలు దుకాణాల్లో దిశ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ రేవతి, ఎస్‌ఐ ఎం.హరికృష్ణ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో దుకాణాల్లో ఎవరైనా బాలలు పనిచేస్తున్నారేమోనని పరిశీలించారు. బడిఈడు పిల్లలను పనిలో పెట్టవద్దని దుకాణాదారులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న ఏకైక ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: అభివృద్ధికే ప్రాధాన్యమిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల పక్షాన నిలుస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పార్వతీపురం మండలంలోని వీరభద్రపురం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అమ్మ ఒడి వచ్చిందా... రైతు భరోసా వచ్చిందా... పింఛన్ ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా.. అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరును వివరించిన ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అర్హులకు ఏదైనా అన్యాయం జరుగుతుందా తదితర విషయాలు తెలుసుకొనేందుకే తాము వచ్చామని వివరించారు. లబ్ధిదారులు సంతృప్తి చెందడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్మన్ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ శిద్దా జగన్నాథరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, సర్పంచ్‌లు వెంపలి గుర్రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దృష్టికి డంపింగ్ యార్డు సమస్య

- సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ ఆదేశాలు
- వారం రోజుల్లో పరిష్కరిస్తాం: నగరపంచాయతీ కమిషనర్



సబ్‌కలెక్టర్‌ను సమస్య వివరిస్తున్న స్థానికులు



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

పాలకొండ: పట్టణంలోని డంపింగ్ యార్డు సమస్య ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ దృష్టికి వెళ్లింది. స్థానికులు, కొంతమంది వైఎస్సార్ సీపీ నాయకులు పట్టణం మధ్యలో ఉన్న డంపింగ్ యార్డు వల్ల కలిగే ఇబ్బందులను ఎమ్మెల్సీకి వివరించి, శాశ్వత పరిష్కారం చూపాలని అభ్యర్థించారు. పట్టణ పరిధిలోని ఒకటో వార్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులోని చెత్తాచెదారం ద్వారా దుర్గంధం వెదజల్లుతోందని, అక్కడి ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పంటించడం ద్వారా విపరీతంగా పొగ ఇళ్లల్లోకి చొరబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావును పిలిపించి, సదరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ శివారులో డంపింగ్ యార్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అంతవరకు చెత్తను రాజాం డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, దానికి అవసరమయ్యే నిధులను కూడా కేటాయించాలని ఎమ్మెల్సీ సూచించారు. వారం రోజుల్లో డంపింగ్ యార్డు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు, కోరాడ సూర్యనారాయణబాబు, కోరాడ రవి తదితరులు ఉన్నారు.

సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు

పాలకొండ: పట్టణంలో జనావాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డుతో అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానికులంతా శుక్రవారం సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్‌ను కలిసి, ఫిర్యాదు చేశారు. ప్రతిరోజూ డంపింగ్ యార్డులోని చెత్తకు నిప్పు పెట్టడంతో వెలువడే పొగ కారణంగా అనేక అవస్థలు పడుతున్నామన్నారు. ఒక్కోసారి ఊపిరి కూడా పీల్చుకోవడం కష్టమవుతోందన్నారు. అంతకుముందు ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, త్వరితగతిన సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జి.సంతోష్, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్



వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

బలిజిపేట: డ్వాక్రా సంఘాల మహిళలు వారి జీవనోపాదులు మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రాజెక్టు మేనేజరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గ్రామ సంఘాల అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత, ఆసరా, ఫుడ్ ప్రాసెసింగ్, పీఎంఈజీపీ ఈ పథకాల ద్వారా వచ్చే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అందులో భాగంగా ఫిష్ ఆంధ్రా - ఫిట్ ఆంధ్రా పథకం కింద చేపల విక్రయానికి షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 60శాతం సబ్సిడీతో డీసీసీబీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఫిషరీస్ అసిస్టెంట్ ఎ.కీర్తిప్రియ తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మేరీ, ఏపీఎం ఉమామహేశ్వరరావు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమహేష్‌రెడ్డి

సీతానగరం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రకటన విడుదల కానున్న నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ 16న విడుదల కానుందని నాటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, ఎన్నికల నిబంధనలు విధిగా అమలు చేయాలని కోరారు. మిషన్ అంత్యోదయ ద్వారా ఆన్‌లైన్ చేయవలసిన పారా మీటర్స్ గురించి, సోమవారం నుండి గ్రామాల్లో జరగనున్న ఫైలేరియా, నులి పురుగుల నివారణా మాత్రలు గ్రామ వలంటీర్ల ద్వారా పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. గ్రామాల్లో బాకీ పడిన ఇళ్ల పన్నులు వసూలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఈఓపీఆర్‌ఆర్‌డీ కె.కుమారవర్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఈశ్వరనారాయణ

సీతానగరం: మండలంలోని మిగులు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ పి.ఈశ్వరనారాయణ కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఎస్.అవినాష్ అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర నారాయణ మాట్లాడుతూ ఈ క్రాప్ చేసిన ధాన్యం 80 శాతం కొనుగోలు చేయడానికి కృషి చేసిన వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులను అభినందించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు సహకరించాలని కోరారు. మండలంలో రెండో విడత సీహెచ్‌సీ గ్రూపులు ఎంపిక చేయాలని, వ్యవసాయ పనులకు అవసరమైన వ్యక్తిగత పరికరాలు రాయితీపై ప్రభుత్వం సమకూర్చాలని, ఈ నెల 25న మూడో విడతగా పీఎం కిసాన్ నగదు బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని చెప్పారు. నీటి వనరులున్న భూములున్న గ్రామాల రైతులు వేసవిలో పండించిన పంటలకు ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఏఓ అవినాష్ మాట్లాడుతూ మిగులు ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆర్‌వీ పార్థసారథి, వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పక్షానికోసారి వైద్య సేవలు



బందలుప్పిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

పార్వతీపురం టౌన్: ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతీ గ్రామంలో 15 రోజులకొకసారి వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారిణి అనూష అన్నారు. మండలంలోని బందలుప్పి గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ 15 రోజులకొకసారి గ్రామంలో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఈ వైద్యశిబిరంలో ఎనిమిది రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. అందుబాటులో 66 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, రోగికి అవసరమైన మేరకు మందులను అందజేస్తున్నామన్నారు. గ్రామాల్లో మంచాన పడివున్న రోగుల వద్దకు వెళ్లి ఇళ్ల వద్దనే వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సీహెచ్‌ఓలు, 104 సిబ్బంది, డేటాఎంట్రీ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సాలూరు: నాయీ బ్రాహ్మణులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలని ఆ కార్పొరేషన్ డైరెక్టర్ చిప్పాడ తిరుపతిరావు అన్నారు. పట్టణంలోని బంగారమ్మ కాలనీలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవదాయ ధర్మాదాయ శాఖలో 610 దేవస్థానాల పాలక మండలి కమిటీల్లో సభ్యులుగా నాయీ బ్రాహ్మణులకు, గవర్నర్ ద్వారా ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు. ఇంతటి సముచిత స్థానాన్ని నాయీ బ్రాహ్మణులకు కల్పించినందుకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి, పీడిక రాజన్నదొరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ రాపాక మాధవరావు, వైఎస్సార్ సీపీ పట్టణ మహిళా విభాగం నాయకురాలు సరిపల్లి రాంబాయి, నాయకులు రమేష్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు చెల్లించాలి



గ్రామైక్య సంఘ సమావేశంలో మాట్లాడుత్ను వెలుగు సీసీ చిట్టిబాబు

భామిని: స్త్రీనిధి ఉన్నతి రుణాలు చెల్లించాలని వెలుగు సీసీ వలరౌతు చిట్టిబాబు సూచించారు. మండలంలోని సొలికిరి గ్రామంలో గ్రామైక్య సంఘ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘాలు తీసుకున్న స్త్రీనిధి ఉన్నతి రుణాలు, వాయిదాల వారీగా జరిగిన చెల్లింపులపై ఆరాతీశారు. రుణాలు చెల్లించని గ్రూపులపై అనర్హత వేటు పడుతుందని, తద్వారా ఆ గ్రూపు సభ్యులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతారని తెలిపారు. ఆసరా రుణమాఫీ నిధులు వచ్చేసరికి రుణాల బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు కొత్తకోట వెంటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.